# ప్రజా మాధ్యమం

తెలంగాణ జాతీయ దినపత్రిక

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

ప్రచురణ : జగిత్యాల  సంపుటి : 05  సంచిక : 176  పేజీలు : 04  వెల రూ. 2  శనివారం  27 - 12 - 2025




బంగారం, వెండి ధరల్లో సునామీ..

తులం పసిడి రూ.1.4 లక్షలు, కిలో వెండి రూ.2.4 లక్షలు!

# అభివృద్ధి వదిలేసి
# బూతులు తిట్టుకుంటున్నారు

- కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్
- తెలంగాణలో అభివృద్ధిపై చర్చ జరగడం లేదన్న బండి సంజయ్
- అధికార, ప్రతిపక్షాలు బూతుల పురాణం అందుకున్నాయని విమర్శ
- ప్రజలు పాలన కోరుకుంటే గలీజ్ రాజకీయాలు చేస్తున్నారని ఆరోపణ
- ఉద్యోగాలు, పెట్టుబడులే రాష్ట్రావసరమన్న కేంద్ర సహాయ మంత్రి
- ప్రజలు సుపరిపాలన కోసం ఓటు వేస్తే, 2014 నుంచి రాష్ట్రంలో గలీజ్ రాజకీయాలు తప్ప మరేమీ చూడలేదని బండి సంజయ్ ఆవేదన వ్యక్తం



తెలంగాణలో అభివృద్ధి పూర్తిగా పక్కదారి పట్టిందని, అధికార, ప్రతిపక్ష పార్టీలు కేవలం బూతులు తిట్టుకోవడానికే పరిమితమయ్యాయని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్రంగా విమర్శించారు. రాష్ట్రంలో అభివృద్ధి, జవాబుదారీతనం అనేవే లేకుండా పోయాయని, కేవలం వ్యక్తిగత దూషణలు తప్ప మరేమీ లేవని ఆయన ఆరోపించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్ ప్రజా సమస్యలను గాలికొదిలేసి, అసభ్య పదజాలంతో పరస్పరం దూషించుకుంటున్నారు. పాలనలో చూపించడానికి ఏమీ లేనప్పుడే నాయకులు ఇలాంటి వ్యక్తిగత విమర్శలకు దిగుతారు. భాష గురించి నీతులు చెప్పే పార్టీలే ఇప్పుడు రాజ్యాంగ వేదికల నుంచి బూతులు మాట్లాడుతున్నాయి" అని అన్నారు. ప్రజలు సుపరిపాలన కోసం ఓటు వేస్తే, 2014 నుంచి రాష్ట్రంలో గలీజ్


- మిగతా 2 లో

# రైతుభరోసాపై
# దుష్ప్రచారాన్ని నమ్మొద్దు



2 లో

- రైతుభరోసా పథకం నిలిపేస్తున్నారంటూ సోషల్ మీడియాలో దుష్ప్రచారం!
- ఆ వార్తలను ఖండించిన తెలంగాణ ప్రభుత్వం
- అలాంటివి నమ్మొందంటూ ఎక్స్‌లో పోస్ట్ చేసిన తెలంగాణ ప్రభుత్వ ఫ్యాక్ట్‌చెక్ విభాగం
- ఇలాంటి ప్రచారం దురుద్దేశంతో కూడుకున్నదని ఫ్యాక్ట్ చెక్ విభాగం పోస్టు
- వాణిజ్య వినియోగంలో ఉన్న భూముల గురించే శాటిలైట్ మ్యాపింగ్ నిర్వహిస్తున్నట్లు వెల్లడి




# క్రమశిక్షణతో, కష్టపడి
# దేశాభివృద్ధికి కృషి చేయాలి

- 'జెన్-జీ'పై నాకు గొప్ప నమ్మకముంది
- మీరు దేశాభివృద్ధికి కృషి చేయాలి
- జెన్-జీ సామర్థ్యాలను, ఆత్మవిశ్వాసాన్ని చూస్తున్నా
- క్రమశిక్షణతో, కష్టపడి మీరు దేశాభివృద్ధికి కృషి చేయాలి
- వికసిత్ భారత్ లక్ష్యాన్ని నెరవేర్చాలని ప్రధాని నరేంద్ర మోదీ సూచన
- మీరు చేసే పనులు, సాధించే విజయాల ఆధారంగా గొప్పవారు అవుతారు



జెన్-జీ సామర్థ్యాలను, ఆత్మవిశ్వాసాన్ని చూస్తున్నానని, వారు కష్టపడి పనిచేసి, క్రమశిక్షణతో దేశాభివృద్ధికి కృషి చేయాలని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. తద్వారా వికసిత్ భారత్ లక్ష్యాన్ని నెరవేర్చాలని సూచించారు. యువతకు వివిధ రంగాల్లో అపారమైన అవకాశాలు ఉన్నాయని అన్నారు. శుక్రవారం 'వీర్ బాల్ దివస్' సందర్భంగా జరిగిన జాతీయ కార్యక్రమంలో ప్రధాని మోదీ ఈ మేరకు యువతను ప్రోత్సహించారు. వయస్సుతో సంబంధం లేకుండా పెద్ద సవాళ్లను ఎదుర్కోవాలని మోదీ యువతకు సలహా

- మిగతా 2 లో

## పాక్ ప్రభుత్వానికి
## పోటీగా వాయుసేన



2 లో

- వాయుసేనను ఏర్పాటు చేసుకుంటున్న టీటీపీ!
- పాకిస్థాన్‌కు సవాల్ విసురుతున్న టీటీపీ ఉగ్రసంస్థ
- సొంతంగా వైమానిక దళం ఏర్పాటుకు ప్రణాళిక
- 2026 నాటికి ఎయిర్‌ఫోర్స్‌నుల సిద్ధం చేస్తామని ప్రకటన
- కొత్తగా సైనిక జోన్లను ఏర్పాటు చేస్తున్న ఉగ్రవాదులు
- పాక్ భద్రతా దళాలపై పెరిగిన దాడుల నేపథ్యంలో ఈ పరిణామం

# ఢిల్లీ హైకోర్టులో
# పవన్ కల్యాణ్ కు ఊరట

- పవన్ కల్యాణ్ వ్యక్తిగత హక్కులకు ఢిల్లీ హైకోర్టు రక్షణ
- ఆయన పేరు, ఫొటో, వాయిస్‌ను వాణిజ్యపరంగా వాడొద్దని ఆదేశం
- ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ వంటి సంస్థలకు కీలక సూచనలు
- ఏఐ, డీప్‌ఫేక్‌ల ద్వారా కంటెంట్ సృష్టిపైనా ఆంక్షలు
- ఫ్యాన్ పేజీలకు మినహాయింపు... స్పష్టమైన డిస్‌క్లెయిమర్ తప్పనిసరి



టాలీవుడ్ పవర్ స్టార్, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు ఢిల్లీ హైకోర్టులో భారీ ఊరట లభించింది. ఆయన పేరు, చిత్రం, గొంతు, వ్యక్తిగత గుర్తింపులను ఎలాంటి అనుమతి లేకుండా వాణిజ్య ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేయకుండా పలు ఆన్‌లైన్ సంస్థలు, ఏఐ ప్లాట్‌ఫారమ్‌లు, వెబ్‌సైట్లపై మధ్యంతర ఉత్తర్వులు (యాడ్-ఇంటరిమ్ ఇంజంక్షన్) జారీ చేసింది. తన వ్యక్తిగత, ప్రచార హక్కులకు (పర్సనాలిటీ అండ్ పబ్లిసిటీ రైట్స్) భంగం కలుగుతోందని ఆరోపిస్తూ పవన్ కల్యాణ్ దాఖలు చేసిన

- మిగతా 2 లో

# త్వరలోనే భారత్
# సూపర్ పవర్

- ఆ సినిమా కంటే మన మహాభారతం, రామాయణం గొప్పవని పిల్లలకు చెప్పాలి
- పురాణాలు యువతకు వివరించాలి
- తిరుపతిలో నిర్వహించిన భారతీయ విజ్ఞాన సమ్మేళనంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు
- భారత్ త్వరలోనే సూపర్ పవర్ అవుతుందన్న చంద్రబాబు
- స్పైడర్ మ్యాన్ కన్నా హనుమంతుడే బలవంతుడని పిల్లలకు చెప్పాలని సూచన
- 2047 నాటికి ప్రపంచంలోనే భారత్ అగ్రస్థానంలో నిలుస్తుందని ధీమా
- ఏపీలో క్వాంటం కంప్యూటర్, గ్రీన్ ఎనర్జీ రంగాలకు ప్రాధాన్యమిస్తున్నామని వెల్లడి
- 1991లో ఆర్థిక సంస్కరణల తర్వాత అత్యంత కీలక మార్పులు చోటు చేసుకున్నాయని వెల్లడి



భారతీయులు భవిష్యతుల్లో ప్రపంచాన్ని శాసిస్తారనడంలో సందేహం లేదని సీఎం చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. 2047 నాటికి అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతామని చెప్పారు. తిరుపతిలో నిర్వహించిన భారతీయ విజ్ఞాన సమ్మేళంలో చంద్రబాబు మాట్లాడతూ పేదరికం లేని దేశంగా భారత్ అభివృద్ధి చెందాలని ప్రతిపౌరుడు గౌరవంగా జీవించే పరిస్థితి కల్పించేలా ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ కృషి చేయాలని కోరారు. మన దేశంలో నాలెడ్జ్‌కు కొదవలేదని అలానే దేశాభివృద్ధిలో అనేక రంగాలు మిళితమై ఉన్నాయని చెప్పారు. 1991లో ఆర్థిక సంస్కరణల తర్వాత అత్యంత కీలక మార్పులు చోటు చేసుకున్నాయని ఇంకా మన దేశంలో ప్రధాని మోదీ నాయకత్వంలో స్థిరమైన ప్రభుత్వం ఉందని సీఎం చంద్రబాబు అన్నారు. 2038 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించనుందని 2047 నాటికి ప్రపంచ శక్తిగా ఆవిర్భవిస్తుందని తెలిపారు. మన దేశం పేరు మార్మోగిపోతుందని, ఇప్పటికే ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా భారతీయులే ఉన్నారని కొనియాడారు.

- మిగతా 2 లో

## కీలక దశకు
# పరకామణి కేసు

- హైకోర్టు కీలక ఆదేశాలు
- నిందితుడు రవికుమార్ ఆస్తులపై మధ్యంతర నివాదికను కోర్టుకు సమర్పించిన రవికుమార్
- కొన్ని కీలక అంశాలపై స్పష్టత రావాల్సి ఉందన్న కోర్టు
- తదుపరి విచారణ జనవరి 5వ తేదీకి వాయిదా



తిరుమల పరకామణిలో జరిగిన చోరీ కేసు మరో కీలక దశకు చేరుకుంది. ఈ కేసుకు సంబంధించి ప్రధాన నిందితుడు రవికుమార్‌తో పాటు అతడి కుటుంబ సభ్యుల ఆస్తులపై ఏసీబీ మధ్యంతర నివేదికను సిద్ధం చేసి ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు సమర్పించింది. ఈ నివేదికను ఏసీబీ డీజీ నేరుగా కోర్టుకు అందజేయడం విశేషం. ఈ నివేదికను స్వీకరించిన ఏపీ హైకోర్టు, దానిని పూర్తిగా పరిశీలించిన అనంతరం తగిన ఉత్తర్వులు జారీ చేస్తామని స్పష్టం చేసింది. అదే సమయంలో

- మిగతా 2 లో

# సంపాదకీయం

## ముంబై మనోమిలన్



రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ఉక్రెయిన్ అధినేత జెలెన్స్కీ చేతులు కలిపినంతగా, ఆలింగనాలు చేసుకున్నంతగా ప్రచారం చేస్తున్నారేమిటి? అని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ మీడియాను అడుగుతున్నారు. 20ఏళ్ళ తరువాత ఉద్ధవ్ ఠాక్రే, రాజ్‌ఠాక్రేలు చేయీచేయీ కలిపి, ఒకేవేదికమీదకు వచ్చిన సందర్భంపై వ్యాఖ్యానించమన్నందుకు ఫడ్నవీస్ ఈ ఎదురు ప్రశ్నవేశారు. గుర్తింపు సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న ఠాక్రే సోదరులు ఎన్ని విన్యాసాలు చేసినా ఫలితం ఉండదని, ప్రజలు మరిచిపోయిన వారి పార్టీలు ఒక్కటైనా ఉపయోగం లేదని ఫడ్నవీస్ తేల్చేశారు. బృహన్‌ముంబై మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కలిసి పనిచేయబోతున్నట్టుగా ఉద్ధవ్ నాయకత్వంలోని యూబిటి, రాజ్‌ఠాక్రేకు చెందిన మహారాష్ట్ర నవనిర్మాణ్‌సేన (ఎంఎన్ఎస్) బుధవారం ప్రకటించాయి. బాల్‌ఠాక్రే భారీ చిత్రం వెనుక ఉండగా, వేదికమీద సోదరులిద్దరూ ఉన్న ఆ దృశ్యం అభిమానులకు చూడముచ్చటగా ఉంది. బీఎంసి ఎన్నికలవరకే ఈ సోదరప్రేమ కొనసాగుతుందని జనం ఎక్కడ అనుకుంటారోనన్న అనుమానం ఉన్నదేమో, ఈ కలయిక ఎప్పటికీ కలిసివుండటానికేనని ఒకటికి రెండుసార్లు స్పష్టం చేశారు ఉద్ధవ్. బీజేపీమీద కోపం ఉన్నవాళ్ళంతా యూబీటీఎంఎన్ఎస్ కూటమిలో చేరవచ్చునని కూడా పిలుపునిచ్చారు. మీడియా సమావేశానికి ముందు సోదరులు ఇద్దరూ బాలాసాహెబ్ సమాధిని సందర్శించి నివాళులు అర్పించారు. మరాఠీ ఓటుబ్యాంకును సుస్థిరం చేసుకొని, ఆస్మితను జనంలో ఆవహింపచేసి, అధికారంలో ఉన్న 'మహాయుతి' కూటమిని సవాలు చేయడానికి ఈ ఏకీకరణ ఉపకరిస్తుందని అభిమానులు అంటున్నారు. మాటకారి సంజయ్ రౌత్ దీనిని 'మనోమిలన్' (మనసుల కలయిక)గా అభివర్ణిస్తున్నారు. ఉద్ధవ్‌ను తన రాజకీయవారసుడుగా ప్రకటించినందుకు అలిగి, ఆగ్రహించిన రాజ్‌ఠాక్రే పెద్దాయన జీవించి ఉండగానే వేరుకుంపటి పెట్టుకున్నాడు. ఉద్ధవ్‌కు ఉన్న నిలకడతనం, నిబద్ధత రాజ్‌కు లేవని, మాట, మనసు మారిపోతూంటాయని, అందుకే బాలాసాహెబ్ అతడిని పక్కనపెట్టారని అంటారు. జూలైలో వీరిద్దరూ హిందీని వ్యతిరేకిస్తూ ఒకే వేదిక మీదకు వచ్చినప్పుడు ప్రజల్లో సానుకూల స్పందన కనిపించడంతో, చర్చోపచర్చల అనంతరం ఇలా ఒక్కటి కావడం సాధ్యపడింది. కీలకమైన సీట్ల పంపకం అంశం ఇంకా తేలాల్సివున్నప్పటికీ, బీజేపీశిండేశివసేనఅజిత్‌పవార్ ఎన్సీపీ కలగలసిన మహాయుతికి వీరు సవాలు విసరగలరని అభిమానుల నమ్మకం. పుట్టినిల్లు ముంబైని దీర్ఘకాలం శాసించి, ఏలిన శివసేన క్రమంగా చీలి, చితికిన నేపథ్యంలో ఇప్పుడు మళ్ళీ అక్కడ తన ఉనికిని చాటుకోవడానికి ఇలా తాపత్రయపడుతోంది.పదేళ్ళ విరామం తరువాత జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో అధికార మహాయుతి ఇటీవల ఘనవిజయం సాధించిన నేపథ్యంలో, ఠాక్రేల కలయిక మరింత అవసరపడింది. 288మునిసిపల్ కౌన్సిళ్ళలో మహాయుతి 207 గెలుచుకుంటే, విపక్ష మహావికాస్ అగాఢీకి 44 దక్కాయి. బీజేపీ 117, శిండే శివసేన 53, అజిత్‌పవార్ ఎన్సీపీ 37 మున్సిపల్ అధ్యక్షపదవులు దక్కించుకున్నాయి. మహాయుతిని గెలిపించిందుకు అభినందనలంటూ రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని కాంగ్రెస్, యూబీటీ విమర్శించినప్పటికీ, అసలు పార్టీలకంటే చీలికపక్షాలకు ప్రజామోదం అధికంగా ఉన్నదని ఈ ఫలితాలు నిర్ధారించాయి. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు మరోమారు ఇలా కిందిస్థాయిలో ప్రతిఫలించిన నేపథ్యంలో, జనం ఉద్ధవ్, శరద్‌పవార్ పక్షాన లేరనీ, తమనే ఆదరిస్తున్నారని ఏక్‌నాథ్ షిండే, అజిత్‌పవార్ మరింత గర్వంగా చెప్పుకోవచ్చు. సంస్థాగతంగా వీరు మరింత బలపడ్డారనడానికి కూడా ఈ ఫలితాలు నిదర్శనం. నేనే అసలు శివసేన అన్న షిండే వాదనను వివిధ వ్యవస్థలతో పాటు జనం కూడా సమర్థించి, ఇలా ఆరురెట్లు అధికస్థానాలతో ఆశీర్వదించడం ఉద్ధవ్‌కు పెద్ద ఎదురుదెబ్బ. అసెంబ్లీ ఎన్నికల్లో తీవ్ర అన్యాయం జరిగిందని, ఎన్నికల సంఘం కుట్రలకు పాల్పడిందని ఆరోపించిన కాంగ్రెస్ ఈ స్థానిక ఎన్నికల్లో అనాదిగా తనకు పునాదిగా ఉన్న ప్రాంతాలను సైతం కోల్పోయింది. ఈ నేపథ్యంలో, జనవరి 15న జరగబోతున్న బీఎంసీ ఎన్నికల్లో మహాయుతి విజృంభించకుండా నిలువరించాలని ఉద్ధవ్ ప్రయత్నిస్తున్నారు. 75వేల కోట్ల రూపాయల బడ్జెట్ ఉన్న ముంబైని గెలుచుకోవడానికి సోదరుడితో చేయికలిపారు. మర్నాడు వెలువడే ఫలితాల్లో ముంబైవాసులను ఈ సోదరప్రేమ ఎంత ప్రభావితం చేసిందో తేలిపోతుంది.

## త్వరలోనే భారత్ సూపర్ పవర్

**మొదటిపేజీ తరువాయి** – దశాబ్ద కాలంగా చాలా దేశాల్లో జనాభా తగ్గుతుండగా భారత్‌లో మాత్రమే పెరుగుతోందని వెల్లడించారు.ఎక్కువ వేతనాలు పొందేది తెలుగువారే: తిరుపతిలో స్పేస్ సిటీ, కర్నూలులో డ్రోన్ సిటీ, అనంతపురంలో ఏరోస్పేస్ సిటీ, విశాఖలో మెడ్‌టెక్ పార్కు తీసుకొస్తున్నామని సీఎం వెల్లడించారు. ప్రపంచంలో అత్యధిక వేతనాలను భారతీయులు పొందుతున్నారని చెప్పారు. గతంలో హైదరాబాద్‌లో ఐటీని ప్రోత్సహించామని దీనితో ప్రపంచంలో తెలుగువారు ఎక్కువ వేతనాలు పొందుతున్నారని వివరించారు. అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్‌ను ప్రోత్సహిస్తున్నానని అలానే విశాఖలో 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్ వచ్చిందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. జల భద్రత ఉంటే దేశంలో అద్భుత కార్యక్రమాలు చేయగలమని అన్నారు.మన పురాణాలను నేటి యువతకు వివరించాలని అలానే అవతార్ సినిమా కంటే రామాయణం, మహాభారతం గొప్పవని మన పిల్లలకు చెప్పాలని సీఎం సూచించారు. సూపర్‌మ్యాన్, బ్యాట్‌మ్యాన్, ఐరన్‌మ్యాన్ కాకుండా అర్జునుడు, హనుమాన్ గురించి చెప్పాలని ఇంకా ఎన్టీఆర్ వంటి గొప్ప వ్యక్తుల గురించి నేటి సమాజానికి చెప్పాలని తెలిపారు. సృజనాత్మకంగా, భిన్నంగా ఆలోచించాలని ప్రతి రంగానికి సాంకేతికతే వెన్నెముక అన్నారు. అలానే మానసిక ఒత్తిడిని అధిగమించడంలో యోగాది కీలకపాత్ర అని ఇటీవల విశాఖలో కూడా అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించామని వివరించారు. 1991 ఆర్థిక సంస్కరణల తర్వాత అత్యంత కీలక మార్పులు చోటు చేసుకున్నాయని సీఎం చంద్రబాబు తెలిపారు.

## ఢిల్లీ హైకోర్టులో పవన్ కల్యాణ్‌కు ఊరట

**మొదటిపేజీ తరువాయి** – పిటిషన్‌పై జస్టిస్ మన్మీత్ ప్రీతమ్ సింగ్ అరోరాతో కూడిన ఏకసభ్య ధర్మాసనం ఈ ఎక్స్‌పార్టీ ఆదేశాలు ఇచ్చింది. మూడు దశాబ్దాలుగా సినీ, రాజకీయ రంగాల్లో ఉన్న పవన్ కల్యాణ్‌కు గణనీయమైన వాణిజ్య బ్రాండ్ విలువ ఉందని, ఆయన వ్యక్తిగత హక్కులను కాపాడాల్సిన అవసరం ఉందని కోర్టు అభిప్రాయపడింది.పలు సంస్థలు పవన్ కల్యాణ్ అనుమతి లేకుండా ఆయన ఫొటోలతో టీ-షర్టులు, కప్పులు, పోస్టర్లు వంటివి అమ్ముతున్నాయని, ఏఐ టూల్స్ ద్వారా ఆయన గొంతు, ఫొటోలను వాడుతున్నారని, సోషల్ మీడియాలో ఫేక్ పేజీలు నిర్వహిస్తున్నారని పవన్ తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీనివల్ల పవన్‌కు పూడ్చలేని నష్టం వాటిల్లుతుందని ధర్మాసనం పేర్కొంది.ఈ నేపథ్యంలో ఫ్లిప్‌కార్ట్, అమెజాన్, మీషో వంటి ఈ-కామర్స్ వేదికల నుంచి అలాంటి ఉత్పత్తులను తక్షణమే తొలగించాలని ఆదేశించింది. వాటిని అమ్ముతున్న విక్రయదారుల కేవైసీ వివరాలను పిటిషనర్‌కు అందించాలని సూచించింది. పవన్ పేరును దుర్వినియోగం చేస్తున్న వెబ్‌సైట్ లింకులను వారం రోజుల్లోగా తొలగించాలని స్పష్టం చేసింది. అయితే, ఫ్యాన్ పేజీలకు మాత్రం కొన్ని షరతులతో మినహాయింపు ఇచ్చింది. అవి 'ఫ్యాన్ పేజీ' అని స్పష్టమైన డిస్‌క్లెయిమర్ ఇవ్వాలని, లేనిపక్షంలో వాటిని కూడా నిలిపివేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను ఫిబ్రవరి 9వ తేదీకి వాయిదా వేసింది.

## కీలక దశకు పరకామణి కేసు

**మొదటిపేజీ తరువాయి** – ఈ వ్యవహారంలో మరో ఎఫ్ఐఆర్ నమోదు చేయాల్సిన అవసరం ఉందా లేదా అనే అంశాన్ని కూడా పరిశీలించాలని సీఐడీకి ఆదేశాలు జారీ చేసింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి కీలక వ్యాఖ్యలు చేశారు.కేసుకు సంబంధించిన దర్యాప్తు చాలా వరకు పూర్తయినట్లు కనిపిస్తున్నప్పటికీ, ఇంకా కొన్ని కీలక అంశాలపై స్పష్టత రావాల్సి ఉందని కోర్టు అభిప్రాయపడింది. ముఖ్యంగా ఆస్తుల సమీకరణ, అక్రమ లావాదేవీలు, ఇతరుల పాత్రపై లోతైన విచారణ అవసరమని సూచించింది. తదుపరి విచారణను 2026 జనవరి 5వ తేదీకి హైకోర్టు వాయిదా వేసింది.

## అభివృద్ధి వదిలేసి బూతులు తిట్టుకుంటున్నారు

**మొదటిపేజీ తరువాయి** – రాజకీయాలు తప్ప మరేమీ చూడలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణకు కావాల్సింది ఉద్యోగాలు, పెట్టుబడులు, రైతులకు మద్దతు, మెరుగైన పట్టణ మౌలిక సదుపాయాలని, కానీ రోజూ అధికార, ప్రతిపక్షాల మధ్య తిట్ల పోటీలు కాదని బండి సంజయ్ హితవు పలికారు.

# క్రమశిక్షణతో, కష్టపడి దేశాభివృద్ధికి కృషి చేయాలి

**మొదటిపేజీ తరువాయి** – ఇచ్చారు."మీరు అందరూ జెన్-జీ, జెన్-ఆల్ఫా తరంవారు. మీ తరం భారత్‌ను అభివృద్ధి చెందిన దేశం అనే లక్ష్యం వైపు తీసుకువెళ్తుంది. నేను జెన్-జీ సామర్థ్యాలను, ఆత్మవిశ్వాసాన్ని చూస్తున్నాను. వారిని అర్థం చేసుకుంటున్నాను. మీకు నాకు గొప్ప నమ్మకం ఉంది. ఎవరు చిన్నవారు, ఎవరు పెద్దవారు అనేది వయస్సు నిర్ణయించదు. మీరు చేసే పనులు, సాధించే విజయాల ఆధారంగా గొప్పవారు అవుతారు. మీరు వయస్సులో చిన్నవారు అయినప్పటికీ, ఇతరులు మీ నుంచి స్ఫూర్తి పొందేలా మీరు పని చేయగలరు."స్వల్పకాలిక ప్రజాదరణ (పాపులారిటీ) వల్ల యువత పరధ్యానానికి గురికావద్దని ప్రధాని మోదీ సలహా ఇచ్చారు. దేశ నిర్మాణానికి సహకరించిన మహానుభావుల నుంచి, గొప్ప వ్యక్తుల నుంచి ఆదర్శాలను, మంచి విషయాలను నేర్చుకోవాలని సూచించారు. తమ విజయాన్ని తమకే పరిమితం చేసుకోకుండా, దేశ విజయంగా మార్చడమే లక్ష్యంగా పని చేయాలని చెప్పారు. ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో అనేక కార్యక్రమాలను చేపట్టి దేశంలోని నిరాశ, నిస్సహాయత వాతావరణాన్ని రూపుమాపిందని, ఇప్పుడు యువతకు ప్రతి రంగంలో పురోగతి సాధించడానికి అవకాశం ఏర్పడిందని మోదీ అన్నారు."గతంలో యువత కలలు కనడానికి కూడా భయపడేవారు. ఎందుకంటే పాత వ్యవస్థలు మంచి ది ఏదీ జరగదనే వాతావరణాన్ని సృష్టించాయి. అప్పట్లో ప్రతి చోట నిరాశ, నిస్సహాయత నెలకొని ఉండేది. కష్టపడి పనిచేయడం వల్ల కలిగే ప్రయోజనం ఏమిటని



ప్రజలు ఆలోచించారు. కానీ నేడు పరిస్థితి మారింది. నేడు మన దేశం ప్రతిభను వెతికి పట్టుకుని, వారికి సరైన వేదికను అందిస్తోంది. 140 కోట్ల దేశ ప్రజల బలం వారి కలల వెనుక ఉంది." 'డిజిటల్ ఇండియా విజయంతో, ప్రజలకు ఇంటర్నెట్ అనే శక్తి అందుబాటులోకి వచ్చింది. నేడు మీరు నేర్చుకోవడానికి కావాల్సిన వనరులు ఉన్నాయి. సైన్స్, టెక్నాలజీ, స్టార్టప్ రంగాల్లో ప్రవేశించాలని అనుకునేవారికి స్టార్టప్ ఇండియా లాంటి మిషన్లు ఉన్నాయి. క్రీడల్లో రాణించాలని అనుకునేవారికి ఖేలో ఇండియా మిషన్ ఉంది' అని మోదీ అన్నారు.వీర్ సాహిబ్జాదాలను ప్రస్తావిస్తూ, వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని, యువత పెద్ద పెద్ద కలలు కనాలని, కష్టపడి పనిచేయాలని, తమ ఆత్మవిశ్వాసాన్ని ఎప్పుడూ సడలనివ్వకూడదని మోదీ సూచించారు. యువత భవిష్యత్ ఉజ్వలంగా ఉంటేనే భవిష్యత్ ఉజ్వలంగా ఉంటుందని, వారి ధైర్యం, ప్రతిభ, అంకిత భావం దేశ ప్రగతికి మార్గనిర్దేశం చేస్తాయని మోదీ అన్నారు.దేశవ్యాప్తంగా లక్షలాది మంది పిల్లలు అటల్ టింకరింగ్ ల్యాబ్స్‌లో ఆవిష్కరణలు, పరిశోధనల్లో నిమగ్నమై ఉన్నారని మోదీ అన్నారు. పాఠశాల విద్యార్థులకు రోబోటిక్స్, ఏఐ, సుస్థిరత, డిజైన్ థింకింగ్ పరిచయం చేస్తున్నారని చెప్పారు. ఈ ప్రయత్నాలతో పాటు, జాతీయ విద్యా విధానం మాతృభాషలో విద్యను అభ్యసించే అవకాశాన్ని కల్పిస్తోందన్నారు. దీని వల్ల పిల్లలు సులభంగా పాఠాలను అర్థం చేసుకోగలుగుతారని చెప్పారు.2022 జనవరి 9న ప్రధాన నరేంద్ర మోదీ కీలక ప్రకటన చేశారు. శ్రీ గురు గోవింద్ సింగ్ జీ కుమారుల అమరత్వాన్ని స్మరించుకుంటూ డిసెంబర్ 26ను 'వీర్ బాల్ దివస్'గా పాటిస్తామని ప్రకటించారు. అప్పటి నుంచి ఏటా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

**సజీవ సమాధి**

మొగల్ చక్రవర్తి ఔరంగజేబ్ మత ఛాందసత్వంతో 1704 డిసెంబర్ 26న గురు గోవింద్ సింగ్ చిన్న కుమారులైన సాహిబ్జాదా జోరావర్ సింగ్‌ను, ఫతే సింగ్‌లను సజీవ సమాధి చేయించాడు. సిక్కు మతాన్ని వీడి ఇస్లాం స్వీకరించడానికి నిరాకరించారనే నెపతంతో అత్యంత దారుణంగా వారిని బతికి ఉండగానే చుట్టూ గోడ కట్టించి, సమాధి చేశాడు. మరోవైపు గురు గోవింద్ సింగ్ పెద్ద కుమారులు సాహిబ్జాదా అజిత్ సింగ్, సాహిబ్జాదా జుజార్ సింగ్, చమ్‌కౌర్‌లు యుద్ధంలో ధైర్యంగా పోరాడి అమరులయ్యారు.

# పాక్ ప్రభుత్వానికి పోటీగా వాయుసేన

**మొదటిపేజీ తరువాయి** – పాకిస్థాన్‌కు తలనొప్పిగా మారిన ఉగ్రవాద సంస్థ తెహ్రీకే తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) సంచలన ప్రకటన చేసింది. పాకిస్థాన్ సైన్యానికి సవాల్ విసురుతూ సొంతంగా వైమానిక దళాన్ని (ఎయిర్‌ఫోర్స్) ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించింది. 2026 నాటికి ఈ దళాన్ని సిద్ధం చేస్తామని సోషల్ మీడియా ద్వారా ప్రకటించడం పాక్ ప్రభుత్వ వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతోంది.ఈ కొత్త వైమానిక విభాగానికి సలీం హక్కానీ నాయకత్వం వహిస్తారని టీటీపీ తెలిపింది. అంతేకాకుండా, తమ సైనిక కార్యకలాపాలను మరింత విస్తరించేందుకు సంస్థాగతంగా పలు మార్పులు చేపట్టింది. ప్రావిన్సుల వారీగా కొత్త మిలిటరీ యూనిట్లను ఏర్పాటు చేయడంతో పాటు, పర్యవేక్షణ కోసం రెండు కొత్త జోన్లను (పశ్చిమ జోన్ - బలోచిస్థాన్, సెంట్రల్ జోన్) స్థాపిస్తున్నట్లు పేర్కొంది. కశ్మీర్, గిల్గిత్-బాల్టిస్థాన్‌తో పాటు మరికొన్ని ప్రాంతాలను తమ అధీనంలోకి తెచ్చుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది.2022 నవంబరులో పాకిస్థాన్ ప్రభుత్వంతో కుదుర్చుకున్న కాల్పుల విరమణ ఒప్పందాన్ని టీటీపీ రద్దు చేసుకున్న విషయం తెలిసిందే. అప్పటి నుంచి ఖైబర్ పఖ్తుంఖ్వా, బలోచిస్థాన్ ప్రావిన్సుల్లో భద్రతా దళాలు, పోలీసులే లక్ష్యంగా దాడులను తీవ్రతరం చేసింది. ఆఫ్ఘనిస్థాన్ భూభాగం నుంచి టీటీపీ దాడులకు పాల్పడుతోందని పాకిస్థాన్ ఆరోపిస్తుండగా, అక్కడి తాలిబన్ ప్రభుత్వం ఈ ఆరోపణలను ఖండిస్తోంది.టీటీపీ తాజా ప్రకటనలు, సంస్థాగత మార్పులు పాకిస్థాన్‌కు భవిష్యత్తులో మరింత తీవ్రమైన భద్రతా సవాళ్లను



విసరనున్నాయని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# రైతుభరోసాపై దుష్ప్రచారాన్ని నమ్మొద్దు

**మొదటిపేజీ తరువాయి** – తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న రైతు భరోసా పథకాన్ని నిలిపివేస్తున్నారంటూ సోషల్ మీడియా వేదికగా జరుగుతోన్న ప్రచారాన్ని ప్రభుత్వం ఖండించింది. ఇందులో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేసింది. సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న ఇలాంటి వార్తలు పూర్తిగా నిరాధారం, అవాస్తవం, దురుద్దేశంతో కూడినవేనని పేర్కొంటూ తెలంగాణ ప్రభుత్వానికి సంబంధించిన ఫ్యాక్ట్ చెక్ విభాగం సోషల్ మీడియా'ఎక్స్'లో పోస్టు పెట్టింది. రైతు భరోసా కింద తెలంగాణలో దాదాపు 65 లక్షల మందికి పైగా అన్నదాతలు లబ్ధి పొందుతున్నారని, ఈ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేయడంలేదని ఫ్యాక్ట్ చెక్ విభాగం పేర్కొంది. ప్రస్తుతం సంబంధిత జిల్లా కమిటీలు నిజమైన లబ్ధిదారులకు మాత్రమే ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందేవిధంగా చూసేందుకు క్షేత్రస్థాయి వెరిఫికేషన్ నిర్వహిస్తున్నట్లుగా వెల్లడించింది. అలాగే, ఆర్థిక శాఖ సైతం లబ్ధిదారులకు చెల్లింపులు చేసేందుకు వారి జాబితాను సిద్ధం చేసి తిరిగి తనిఖీ కూడా నిర్వహిస్తోందని ఫ్యాక్ట్ చెక్ విభాగం పోస్టు చేసింది. రైతు భరోసా నిలిపివేస్తున్నారన్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని పేర్కొంది. ఇది లబ్ధిదారులను తప్పుదోవ పట్టించేదిగా ఉందని ఎక్స్‌లో చేసిన పోస్టులో తెలిపింది.ప్రభుత్వ ఫ్యాక్ట్ చెక్ విభాగం తెలిపిన వివరాల ప్రకారం వాణిజ్య వినియోగంలో ఉన్న భూములకు సంబంధించి రైతు భరోసా పథకం ప్రయోజనాలు పొందుతున్న వారిని ఆ జాబితా నుంచి తొలగించేందుకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ వర్సిటీ జర్మన్ టెక్నాలజీ సాయంతో 'శాటిలైట్ మ్యాపింగ్'ను' నిర్వహిస్తోంది. 2024లో చేపట్టిన ఒక గ్రౌండ్ సర్వే ప్రకారం దాదాపు నాలుగు లక్షల ఎకరాల భూమి ముఖ్యంగా హైదరాబాద్ నగరం చుట్టుపక్కల, ఓఆర్ఆర్(ఔటర్ రింగు రోడ్డు), ఆర్ఆర్ఆర్ పరిధిలో వాణిజ్య వినియోగంలో ఉంది. ఈ మ్యాపింగ్ ప్రక్రియ ద్వారా ప్రతి లబ్ధిదారుడి వద్ద ఎంత భూమి సాగు విస్తీర్ణంలో ఉందనేది నిర్ధారించొచ్చు."తెలంగాణ రాష్ట్రంలో రైతు భరోసా పథకాన్ని నిలిపివేస్తున్నారంటూ జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి నిజం లేదు. ఆ వార్త పూర్తిగా అవాస్తవం, నిరాధారమైనది, దురుద్దేశపూర్వకంగా దీనిని ప్రచారం చేశారు"- తెలంగాణ ప్రభుత్వ ఫ్యాక్ట్‌చెక్ విభాగం ట్వీట్‌అర్హులైన వారందరికీ రైతుభరోసా : రైతు భరోసా ప్రయోజనం పొందుతున్న భూమి రియల్ ఎస్టేట్ వెంచరా కొండా, రోడ్డా, ఫాంహౌసా అనే విషయాన్ని ధ్రువీకరించేందుకు కూడా ఈ శాటిలైట్ మ్యాపింగ్ ఉపయోగపడుతుంది. మ్యాపింగ్ ప్రక్రియ అనేది ఫీల్డ్ డేటాను రికార్డులతో ధ్రువీకరించేందుకు మాత్రమే.రైతు భరోసా పథకం కింద గతేడాది దాదాపు రూ.8,500 కోట్ల నుంచి రూ.9వేల కోట్లు రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేశాం. ఈ పథకం



విషయంలో తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి షరతులను విధించలేదు. రైతులు రబీ/ఖరీఫ్ కాలాల్లో ఆయా పంటలు పండించవచ్చు. అలాంటి వారు కూడా ఈ రైతుభరోసాకు అర్హులే. ఒక సీజన్‌లో ఒకే పంట పండించిన రైతులకు కూడా ఆర్థిక సహాయం అందిస్తున్నాం. అర్హులైన వారికి రెండు సీజన్లకు ఎకరానికి రూ.12 వేలు చొప్పున అందుతుంది. ఒకవేళ జాబితా నుంచి పేర్లు తొలగించినా, అభ్యంతరాలు ఏమైనా ఉన్నా వివరణ కోసం రైతులు జిల్లా కలెక్టర్, జిల్లా స్థాయి రెవెన్యూ(డీఆర్వో) అధికారులను సంప్రదించవచ్చు. గతేడాది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం 90 రోజుల వ్యవధిలో పూర్తి చేయాల్సిన రైతు భరోసా నగదు పంపిణీ కార్యక్రమాన్ని కేవలం 9 రోజుల్లోనే పూర్తి చేసి రికార్డు సృష్టించింది. నిజమైన లబ్దిదారులకు నష్టం జరగకుండా ఉండేవిధంగా చూడాలని సీఎం ఆదేశించారు. ప్రజలు ఎవరూ రైతు భరోసాపై దుష్ప్రచారాలు, అసత్య వార్తలను నమ్మొద్దని ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. అర్హులైన వారందరీకి రైతుభరోసా అందుతుందని స్పష్టం చేసింది.

# కీలక నేతలతో భేటీ అయిన కేసీఆర్

**మొదటిపేజీ తరువాయి** – తెలంగాణలో రాజకీయాలు మళ్లీ వేడెక్కాయి. బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మళ్లీ యాక్టివ్ మోడ్‌లోకి వెళ్లారు. వరుస సమావేశాలు, నేతలతో మంతనాలు, వ్యూహాత్మక నిర్ణయాలతో ఆయన రాజకీయాల్లో దూకుడు పెంచుతున్నారు. ముఖ్యంగా శాసనసభ సమావేశాలు సమీపిస్తున్న వేళ, పార్టీని మళ్లీ పోరాటానికి సిద్ధం చేసే దిశగా కేసీఆర్ అడుగులు వేస్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తోందిఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కేసీఆర్ ఈరోజు కీలక సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావుతో పాటు ఉమ్మడి మహబూబ్‌నగర్, నల్గొండ, రంగారెడ్డి జిల్లాలకు చెందిన ముఖ్య నేతలు పాల్గొన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో పార్టీ తరఫున అనుసరించాల్సిన వ్యూహం, ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలపై ఎలా ఎదురుదాడి చేయాలన్న అంశాలపై కేసీఆర్ స్పష్టమైన దిశానిర్దేశం చేసినట్లు సమాచారం.అలాగే రానున్న రోజుల్లో నిర్వహించాల్సిన బహిరంగ సభలు, నియోజకవర్గ స్థాయి కార్యక్రమాల తేదీలపై కూడా చర్చ జరిగినట్లు తెలుస్తోంది. పార్టీ శ్రేణులు ప్రజల్లోకి మరింత బలంగా వెళ్లాలని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని కేసీఆర్ నేతలకు సూచించినట్లు సమాచారం.ఇదిలా ఉండగా, ఇదే సమయంలో మరో కీలక పరిణామం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్‌కు నోటీసులు జారీ చేయాలన్న దిశగా ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ కేసును తుది దశకు తీసుకెళ్లాలంటే కేసీఆర్‌తో పాటు మాజీ మంత్రి హరీశ్ రావును కూడా విచారించాల్సిన అవసరం ఉందని సిట్ భావిస్తున్నట్లు సమాచారం.ఈ క్రమంలోనే కేసీఆర్, హరీశ్ రావులకు త్వరలో సమన్లు జారీ చేసి విచారణ చేపట్టాలని సిట్ యోచిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే శాసనసభ సమావేశాల సమయంలో రాజకీయ ఉద్రిక్తతలు పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో, సమావేశాలు ముగిసిన తర్వాత నోటీసులు ఇవ్వాలని నిర్ణయించినట్లు టాక్ నడుస్తోంది.ఈ మొత్తం పరిణామాల మధ్య కేసీఆర్ రాజకీయంగా వేగం పెంచడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఒకవైపు ప్రభుత్వంపై దాడికి సిద్ధమవుతూ, మరోవైపు న్యాయపరమైన సవాళ్లను ఎదుర్కొనే వ్యూహంతో ఆయన ముందుకు సాగుతున్నారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాజకీయాలు మరింత ఆసక్తికరంగా మారనున్నాయన్న సంకేతాలు ఇప్పటికే కనిపిస్తున్నాయి.

# రౌడీయిజం చేస్తే రాష్ట్ర బహిష్కరణే: సీఎం చంద్రబాబు స్ట్రిక్ట్ వార్నింగ్



ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన తిరుమల పుణ్యక్షేత్రం పవిత్రతను కాపాడటం, దేశ విదేశాల నుంచి తరలివచ్చే కోట్లాది మంది భక్తులకు పూర్తిస్థాయి భద్రత కల్పించడమే తమ ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో ఎక్కడా రాజీపడే ప్రసక్తే లేదని, రాజకీయ ముసుగులో రౌడీయిజం, అరాచకాలకు పాల్పడితే ఎంతటివారైనా సరే కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే రాష్ట్రం నుంచి బహిష్కరిస్తామని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. శుక్రవారం తిరుపతిలో అత్యాధునిక వసతులతో నిర్మించిన నూతన జిల్లా పోలీసు కార్యాలయాన్ని (డీపీఓ) ముఖ్యమంత్రి చంద్రబాబు, హోంమంత్రి వంగలపూడి అనితతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి ప్రసంగించారు. అంతకుముందు పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన ఆయన, నూతన కార్యాలయంలోని వసతులను పరిశీలించి, విజిటర్స్ పుస్తకంలో తన సందేశాన్ని రాశారు. కలియుగ వైకుంఠమైన తిరుమల క్షేత్రానికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని, ఇక్కడికి వచ్చే భక్తులలో భద్రతా భావాన్ని కల్పించాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని అన్నారు. ముఖ్యంగా వైకుంఠ ఏకాదశి వంటి పర్వదినాల సమయంలో మరింత అప్రమత్తంగా వ్యవహరించి, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూడాలని ఆదేశించారు. నేరాల నియంత్రణలో ఆధునిక టెక్నాలజీని పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. డ్రోన్ల ద్వారా నిరంతర నిఘా ఉంచి, కీలక ఆధారాలను సేకరించాలని, నేరస్తుల ఆలోచనల కన్నా ఓ అడుగు ముందుండాలని పిలుపునిచ్చారు. 'విజిబుల్ పోలీసింగ్, ఇన్విజిబుల్ పోలీస్' అనే విధానాన్ని అనుసరించి, ప్రజలకు భరోసా ఇస్తూనే నేరగాళ్ల కదలికలను పసిగట్టాలని స్పష్టం చేశారు.

**అక్రమార్కులపై కఠిన వైఖరి**

అక్రమాలకు పాల్పడితే సొంత పార్టీ నాయకులనైనా జైలుకు పంపిన చరిత్ర తమదని గుర్తుచేశారు. సెటిల్‌మెంట్లు, బెదిరింపులకు పాల్పడే వారిని ఉపేక్షించేది లేదని తేల్చిచెప్పారు. సోషల్ మీడియా వేదికగా వ్యక్తిత్వ హననానికి పాల్పడుతూ, అసభ్యకరమైన పోస్టులు పెట్టేవారిపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల నేతలు ఎవరూ ఇలాంటి చర్యలకు పాల్పడటం లేదని, కేవలం కొందరు రాజకీయ లబ్ధి కోసమే ప్రభుత్వంపై బురద చల్లుతున్నారని విమర్శించారు.ఇదే సమయంలో, తిరుపతి జిల్లాలో గంజాయి, డ్రగ్స్, ఎర్రచందనం స్మగ్లింగ్‌ను సమర్థవంతంగా అరికడుతున్న పోలీసు సిబ్బందిని ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారు. పీడీ యాక్టులను ప్రయోగించి నేరస్తుల పట్ల కఠినంగా వ్యవహరిస్తున్న తీరును కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# విద్యావేత్త, పారిశ్రామికవేత్త,సామాజికవేత్త కాసుగంటి సుధాకర్ రావు(80) మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్



పాత చిత్రం

**జగిత్యాల డిసెంబర్ 26 (ప్రజా మంటలు) :** భారతీయ నాగరిక విద్యా సమితి అధ్యక్షులు కాసుగంటి సుధాకర్ రావు(80) గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతూ, గురువారం రాత్రి హైదరాబాదులోని ఆయన స్వగృహంలో మృతి చెందారు. విద్యావేత్తగా, సామాజిక వేత్తగానే కాకుండా, పారిశ్రామి కవేత్తగా జగిత్యాల ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పేరొందారు.జిల్లా కేంద్రంలో శ్రీ సరస్వతి శిశు మందిర్ తో పాటు శ్రీ వాణి సహకార జూనియర్ కళాశాల పేరిట గ్రామీణ ప్రాంత విద్యార్థులకు , గోదావరి వ్యాలీ ఇండస్ట్రీస్ స్థాపించి ఎంతో మంది నిరుద్యోగులకు ఆపన్న హస్తము అందించదంతో పాటుగా వ్యవసాయదారులకు ఆధునిక పనిముట్లు తయారు చేయించడంతో వ్యవసాయదారులకు దగ్గరి బంధువ య్యాడు.అంతేకాకుండా సమాజ సేవలో ముందుండి, జగిత్యాలలో రోటరీ క్లబ్ ను ప్రారంభించి, తద్వారా ఎన్నో సేవలు అందించి, సామాజికవేత్తగా సమాజంలో ముందున్నారు.ఎంతోమంది పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించడమే కాకుండా ఎన్నో సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో తన వంతు సహాయ సహకారాలు అందజేశారు.విద్యావేత్తగానే కాకుండా సామాజిక సేవా భావంతో స్వచ్ఛందంగా సేవలందించి, వ్యవసాయదారుల బంధువుగా నిలిచిన కాసుగంటి సుధాకర్ రావు మృతి పట్ల జగిత్యాల రోటరీ క్లబ్ సభ్యులు ఎమ్మెల్యే డా .ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, రోటరీ క్లబ్ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్, మంచాల కృష్ణ, ఏ వి ఎవిఎల్ ఎన్ చారి, ఎన్.రాజు, టి వి సూర్యం, కొత్త ప్రతాప్, త్రివేణి సాగర్, ఎన్నాకుల అశోక్ తదితరులు మరియు భారతీయ నాగరిక విద్యాసమితి అధ్యాపక బృందం తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ, ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకున్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో వీర బాలల దినోత్సవం

### రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

### వీర్ బాల్ దివస్ అభియాన్ జిల్లా కన్వీనర్ మర్రిపెల్లి సత్యమ్

**జగిత్యాల డిసెంబర్ 26 (ప్రజా మంటలు) :** జిల్లా బిజెపి ఆధ్వర్యంలో శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు జాతీయ వీర బాలల దినోత్సవాన్ని స్థానిక టి ఆర్ నగర్ లోని గురు ద్వారాలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వీర్ బాల్ దివస్ అభియాన్ జిల్లా కన్వీనర్ మర్రిపెల్లి సత్యమ్ మాట్లాడుతూ గాంధీ, నెహ్రూల జయంతులు వర్ధంతులు నిర్వహించినట్లుగానే డిసెంబర్ 26 న వీర బాలల దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించి బాల బాలికల్లో విద్యార్థులలో యువతలో దేశభక్తి దైవభక్తి పెంపొందింపజేయాలని డిమాండ్ చేశారు.ఔరంగాజేబు పరిపాలన కాలంలో 1704 సంవత్సరంలో డిసెంబర్ 26వ తేదిన సిక్కుల పదవ మత గురువైన గురు గోవింద సింగ్ కుటుంబాన్ని వజీర్ ఖాన్ అనే సైన్యాధిపతి తన సైన్యంతో బంధించి ముస్లిం మతం స్వీకరించినట్లయితే మాత్రమే వారిని ప్రాణాలతో వదిలిపెడతామని లేకుంటే హింసించి చంపేస్తామని బెదిరిస్తే గురు గోవిందు సింగ్ చిన్న కుమారులు అయినా ఇద్దరు బాలలు తొమ్మిది సంవత్సరాల వయసు గల జోరావర్ సింగ్ ఆరు సంవత్సరాల వయసు గల





ఫతేసింగ్ నవ్వుతూ మా ప్రాణాలు పోయినా పర్వాలేదు కానీ మతం మారబోమని గంభీర స్వరంతో మతం మారడానికి నిరాకరిం చినందున వారిని ప్రాణాలతో ఉండగానే గోడ కట్టించి సమాధి చేయించాడని మతం మారడాన్ని నిరాకరించి వీర మరణం పొందిన ఆ బాలల స్మారకార్థం మన ప్రియతమ ప్రధానమంత్రి గౌరవ నరేంద్ర మోడీ డిసెంబర్ 26ను జాతీయ వీర బాలల దినోత్సవం గా ప్రకటించి కేంద్ర ప్రభుత్వం తరపున కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. అందుకే రానున్న రోజుల్లో నిజమైన భారతీయ యోధుల వీర గాధలను వారి చరిత్రను నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.భారతీయ హిందూ సంస్కృతిపై ముస్లిం మత చాందసవాదులు చేసిన దాడులను రాబోయే తరం వారికి తెలియజెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.ఇట్టి కార్యక్రమాన్ని పాఠశాలల్లో కళాశాలలో మండల కేంద్రాల్లో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించి విద్యార్థుల్లో యువతలో దేశభక్తి దైవభక్తి పెంపొందించేందుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నలువాల తిరుపతి జిల్లా కార్యదర్శులు అభియాన్ కమిటీ సభ్యులు సాంబారి కళావతి తుకారాం గౌడ్ పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్ ప్రధాన కార్యదర్శి ఆముద రాజు జిల్లా సీనియర్ నాయకులు కస్తూరి సత్యం స్థానిక సిక్కు మత గురువు బబుల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటీజేన్లు,పెన్షనర్లు సమాజ మార్గదర్శకులు

### జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**జగిత్యాల డిసెంబర్ 26 (ప్రజా మంటలు) :** సీనియర్ సిటీజేన్లు,పెన్షనర్లు సమాజానికి మార్గదర్శకులని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎమ్.సంజయ్ కుమార్ అన్నారు.శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్,పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్స్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ రూపొందించిన 2026 డైరీలను ఎమ్మెల్యే ఆవిష్కరిం చారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ హరి అశోక్ కుమార్ కోరిన సీనియర్ సిటీజేన్స్,పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.సీనియర్ సిటీజేన్స్,పెన్షనర్స్ సమస్యల పరిష్కారం, సంక్షేమం కోసం వారి సంఘాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్,అసంఘాల ప్రతినిధులు గౌరిశెట్టి విశ్వనాథము, పి.సి.హన్మం తరెడ్డి, వెల్మల ప్రకాష్ రావు తదితరులు చేస్తున్న



సేవలను అభినందించారు. సీనియర్ సిటీజేన్స్ ,పెన్షనర్స్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ సీనియర్ సిటీజేన్స్ కోసం ప్రత్యేక సంక్షేమ శాఖ ఏర్పాటు చేయాలని,జిల్లా కేంద్రంలో ఒక ఎకరం ప్రభుత్వ స్థలాన్ని సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా భవనం కోసం కేటాయించాలని,నిర్మాణంకు నిధులు మంజూరు చేయించాలని,2024 ఏప్రిల్ నుంచి రిటైర్మెంట్ అయిన రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులకు ,ఉపాధ్యాయులకు పెన్షనరీ ప్రయోజనాలు వెంటనే చెల్లింపు జరిగేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లా లని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్,"ఎన్షనర్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్,పెన్షనర్స్ జిల్లా సిటీజేన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథము,సీనియర్ సిటీజేన్స్ ,పెన్షనర్ల నాయకులు పూసాల అశోక్ రావు,కే. సత్యన్నారా యణ,వెలముల ప్రకాశ్ రావు,సిగిరి తిరుపతి, ఎమ్.డి. యాకూబ్, మానాల కిషన్, కట్ట గంగాధర్,కందుకూరి సత్యనారాయణ, ఎమ్.డి. ఏఏక్బాల్, సయ్యద్ యూసుఫ్, బి.రాజేశ్వర్, నాయిని సంజీవ రావు, విఠల్, పబ్బా శివానందం,వొజ్జల బుచ్చి రెడ్డి,జిల్లా, డివిజన్ల, మండలాల సీనియర్ సిటీజేన్స్,పెన్షనర్ల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ధర్మపురి అభివృద్ధే లక్ష్యం, మూడ్టేళ్లలో హామీలు నెరవేర్చకపోతే రాజీనామా చేస్తా

### కరీంనగర్‌లో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**కరీంనగర్ డిసెంబర్ 26 (ప్రజా మంటలు) :** కరీంనగర్ ఆర్ అండ్ బి అతిథిగృహంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తన నియోజకవర్గం పూర్తిగా రైతులపై ఆధారపడిన ప్రాంతమని, ప్రజలకు నిజాలు తెలియజేయాలనే ఉద్దేశంతోనే ఈ ప్రెస్‌మీట్ ఏర్పాటు చేశామని తెలిపారు. 2016లో జీఓ నంబర్ 71 ప్రకారం ప్రారంభించిన ప్రాజెక్టును 2022 వరకు పూర్తి చేయలేదని, మొదట రూ.136 కోట్లుగా ఉన్న అంచనాలను అర్థంలేని విధంగా పెంచారని ఆరోపించారు. ఎలాంటి అనుమతులు లేకుండానే అప్పటి కాంట్రాక్టర్లతో చీకటి ఒప్పందాలు చేసి పనులు చేపట్టారని విమర్శించారు.కాళేశ్వరం లింక్ – 2 పేరుతో 1,020 ఎకరాల భూమిని బలవంతంగా స్వాధీనం చేసుకున్నారని, ధర్మపురి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తామని అప్పటి ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు అమలుకాలేదని అన్నారు. అప్పటి మంత్రులు 146 గ్రామాల సాగునీటి సమస్యపై ఒక్కసారి కూడా ప్రశ్నించలేదని ఆక్షేపించారు.కాళేశ్వరం ప్రాజెక్ట్ పేరిట ఒడ్డెర కులానికి చెందిన ప్రజలను పోలీసులతో బెదిరించి గుట్టలు ఖాళీ చేయించారని, భూములు ఇవ్వకపోతే కేసులు పెడతామని బెదిరింపులకు పాల్పడ్డారని ఆరోపించారు. ప్రజలను మోసం చేయడం తన స్వభావం కాదని, తాను ఎప్పుడూ నిజాలే మాట్లాడతానని స్పష్టం చేశారు.తాను కేవలం ఆరు నెలలుగా మంత్రిగా ఉన్నప్పటికీ, 80 మంది విద్యార్థులను పోలాస అగ్రికల్చర్ కళాశాలకు పంపించామని, పెండింగ్‌లో ఉన్న రూ.7 కోట్ల బకాయిలను ముఖ్యమంత్రి నాయకత్వంలో చెల్లించామని తెలిపారు. జిల్లాకు చెందిన ఎస్సీ వర్గాల విద్యార్థులను గత పాలకులు పూర్తిగా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. తన రాజీనామా అంశంపై స్పందిస్తూ "నేను రాజీనామా చేయాలా వద్దా అనేది ధర్మపురి నియోజకవర్గ ప్రజలే



నిర్ణయిస్తారు" అని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నూటికి నూరు శాతం అమలు చేస్తానని తెలిపారు. గత ప్రభుత్వ అప్పుల వల్ల రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లోకి వెళ్లిందని, అయినప్పటికీ ప్రస్తుతం ప్రతి నెలా ఒకటో తేదీన ఉద్యోగులకు జీతాలు చెల్లిస్తున్నామని పేర్కొన్నారు. ధర్మపురి నియోజకవర్గ అభివృద్ధి కోసం పాలిటెక్నిక్ కళాశాల, రెవెన్యూ డివిజన్, బస్ డిపో తీసుకువస్తామని, ట్రైబల్ మంత్రిత్వ శాఖ ద్వారా రూ.60 కోట్ల అభివృద్ధి నిధులు తెచ్చామని చెప్పారు. వాడా – వాడా అభివృద్ధికి రూ.3 కోట్లు కేటాయించామని తెలిపారు.మరో మూడు సంవత్సరాల్లో తాను ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే రాజీనామా చేసేందుకు సిద్ధమని ప్రకటించారు. చేసిన అభివృద్ధి పనుల ఆధారంగానే ప్రజల ముందుకు వెళ్లి ఓటు అడుగుతానన్నారు. అలాగే రానున్న గోదావరి పుష్కరాలకు సంబంధించి జనవరి చివరి వారంలోపు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి, సమగ్ర ప్రణాళికతో కార్యక్రమాలు నిర్వహిస్తామని వెల్లడించారు.తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ధర్మపురికి కనీస మౌలిక వసతులు కూడా కల్పించలేదని మంత్రి తీవ్రంగా విమర్శించారు.

# గౌడ్ అధికారిక - వృత్తి సంఘం స్వర్ణోత్సవ వేడుకలు

**హైదరాబాద్, డిసెంబర్ 26 (ప్రజా మంటలు) :** గౌడ్ అధికారిక మరియు వృత్తి సంఘం 50వ వార్షికోత్సవ వేడుకలు కాచిగూడ, హైదరాబాద్‌లో అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ స్వర్ణోత్సవ కార్యక్రమానికి ప్రముఖులు హాజరై సంఘానికి అభినందనలు తెలిపారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి జి. రాజేశం గౌడ్, మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నెర్రెల్ల శారద, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ గౌడ్, రిటైర్డ్ డీఎస్పీ నాగేశ్వర్ గౌడ్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జి. రాజేశం గౌడ్ మాట్లాడుతూ, గౌడ్ అధికారిక మరియు వృత్తి సంఘం గత 50 ఏళ్లుగా గౌడ్ సమాజ అభివృద్ధి, విద్య, ఉపాధి అవకాశాల కల్పన, సామాజిక చైతన్యానికి విశేషంగా కృషి చేయడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులోనూ సంఘం మరింత బలోపేతమై యువతకు దిశానిర్దేశం చేయాలని ఆకాంక్షించారు. మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నెర్రెల్ల శారద మాట్లాడుతూ, మహిళల సాధికారత, విద్యాభివృద్ధిలో ఇలాంటి సంఘాల పాత్ర కీలకమని పేర్కొన్నారు. సమాజ నిర్మాణంలో సేవలు ఆదర్శప్రాయమని ప్రశంసించారు. మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ గౌడ్, రిటైర్డ్ డీఎస్పీ నాగేశ్వర్ గౌడ్‌లు మాట్లాడుతూ, సంఘం స్థాపన నాటి నుంచి ఇప్పటి వరకు చేసిన సేవలను స్మరించుకొని, ఐక్యతతో ముందుకు సాగితే మరింత గొప్ప విజయాలు సాధించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమాన్ని అధ్యక్షులు బండి సాయన్న గౌడ్ అధ్యక్షతన నిర్వహించగా, కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ సమన్వయంతో కార్యక్రమం సాఫీగా సాగింది. ఈ సందర్భంగా సంఘం 50 ఏళ్ల ప్రస్థానాన్ని ప్రతిబింబించే స్మారక సంచికను ఆవిష్కరించడంతో పాటు, విశిష్ట సేవలు అందించిన సభ్యులను ఘనంగా సత్కరించారు. సంఘ వ్యవస్థాపకులు, సీనియర్ సభ్యులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని స్వర్ణోత్సవ



వేడుకలను ఘనంగా విజయవంతం చేశారు.

# తక్కలపల్లి గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డు సభ్యులను సత్కరించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా. భోగ శ్రావణి





**జగిత్యాల డిసెంబర్ 26(ప్రజా మంటలు) :** రూరల్ మండల్ తక్కళ్లపెల్లి గ్రామ సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ కచ్చు ముని రాజు , వార్డ్ సభ్యులు నరపాక రాజేష్ ,నాయకులు వడ్లూరి హరీష్, విజయం సాధించిన సందర్భంగా శుక్రవారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా. బోగ శ్రావణిప్రవీణ్ ని స్వగృహంలో మర్యాదపూర్వక కలువగా వారిని శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొగుళ్ల మధు,వడ్లూరి శ్రీనివాస్, రవీందర్,బోనగిరి రాబిన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# భీమదేవరపల్లిలో గొర్లకు నట్టల మందు పంపిణీ



**భీమదేవరపల్లి, డిసెంబర్ 26 (ప్రజామంటలు) :** మండల కేంద్రంలోని ప్రభుత్వ పశువైద్యశాలలో శుక్రవారం డాక్టర్ మాలతి ఆధ్వర్యంలో గొర్లకు నట్టల మందు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా మండలంలోని గొర్రెల కాపరులకు పశుసంరక్షణపై అవగాహన కల్పించడంతో పాటు గొర్ల ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన చికిత్సను అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భీమదేవరపల్లి గ్రామ సర్పంచ్ మాచర్ల కుమార స్వామి, కొప్పూరు గ్రామ సర్పంచ్ గద్ద కుమారస్వామి హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడారు. పశువుల ఆరోగ్యం మెరుగుపడితేనే రైతుల ఆర్థిక స్థితి బలపడుతుందని, ఇలాంటి కార్యక్రమాలను ప్రభుత్వం నిరంతరం నిర్వహిస్తోందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మాలతి మాట్లాడుతూ, గొర్లలో నట్టల నివారణ చాలా ముఖ్యమని, సమయానికి మందులు వేయించకపోతే పశువుల ఆరోగ్యం క్షీణించి ఉత్పత్తి తగ్గే ప్రమాదం ఉందని తెలిపారు. రైతులు ప్రతి ఆరు నెలలకు ఒకసారి నట్టల మందు తప్పనిసరిగా వేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్పాటి శ్రీనివాస్ రెడ్డి, పోలు అశోక్, బొల్లంపల్లి శ్యాం, సదానందం తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సిపిఐ 100 వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు



**ఎల్కతుర్తి డిసెంబర్ 26 ప్రజా మంటలు :** ఎల్కతుర్తి మండల కేంద్రం అంబేద్కర్ సెంటర్లో ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్ హాజరై జెండా ఆవిష్క రించినారు అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం సాగించి గులాం బతుకులు వద్దని గుత్పాలందుకో మంది బానిస బతుకులు వద్దని బంధుకై పేలింది రజాకార్లతో నాడు రణం చేసి గెలిచింది నైజామోని పైజామా ఊడిపోయే వరకు తరిమి తరిమి కొట్టింది రెపరెపలాడే ఎర్రని జెండా పీడిత ప్రజల కోసం ఎనలేని త్యాగాలు చేసి దున్నేవాడికి భూమి నినాదంతో లక్షలాది ఎకరాలు భూమిలేని పేదలకు భూ పంపిణీ చేసిన ఘనత భారత కమ్యూనిస్టు పార్టీసిపిఐపార్టీకి ఉంది అని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ హనుమకొండ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఊట్కూరి రాములు కర్రే లక్ష్మణ్ సిపిఐ ఎల్కతుర్తి మండల కార్యదర్శి శనిగరపు రాజ్ కుమార్ సిపిఐ హనుమకొండ జిల్లా అధ్యక్షులు నిమ్మల మనోహర్ మండల సమితి సభ్యులు తండ మొండయ్య వేముల కృష్ణకర్ మల్లయ్య మర్రిపల్లి తిరుమల పిన్ రెడ్డి మోహన్ రెడ్డి ఎంజాల పోచయ్య భాషిక ఐలయ్య తులసి రామ్ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లా కొండగట్టు ఘాట్ రోడ్డుపై ఆటో బోల్తా - నలుగురికి గాయాలు



**జగిత్యాల (రూరల్) డిసెంబర్ 26 (ప్రజా మంటలు) :** జగిత్యాల జిల్లా కొండగట్టు ఘాట్ రోడ్డుపై శనివారం ప్రమాదం చోటుచేసుకుంది. గోదావరిఖని నుంచి అంజన్న స్వామిని దర్శించుకుని తిరుగు ప్రయాణంలో ఉన్న భక్తుల ఆటో అదుపు తప్పి రోడ్డుపక్కన ఉన్న సైడ్‌వాల్‌ను ఢీకొని బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న నలుగురు భక్తులు గాయపడ్డారు. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే స్థానికులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘాట్ రోడ్డులో మలుపు వద్ద వేగంగా వెళ్లడమే ప్రమాదానికి కారణమని ప్రాథమికంగా భావిస్తున్నారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ప్రజా మంటలు

శనివారం 27 - 12 - 2025

# మంచుపై తెలియాడే సూర్యోదయం

**సంతోషంలో మునిగి తేలుతున్న పర్యటకులు**

**పర్యాటకులతో కిక్కిరిసిన ప్రముఖ పర్యటక కేంద్రం వంజంగి**

**వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో చేరుకున్న పర్యాటకులు**

**సూర్యోదయం వీక్షించి తన్మయత్వంతో కేకలు**



ప్రతీరోజు ఆఫీస్, ఇళ్లు, పనులు, ప్రాజెక్టు వర్కులు అంటూ పెద్దలు, యువకులు బిజీబిజీగా జీవితాన్ని నెట్టుకొస్తున్నారు. ఇక పిల్లలకైతే చదువే లోకం. వీరందరికీ వారానికోసారి వచ్చే ఆదివారమే కాస్త ఊరట కలిగిస్తుంది. అదే నాలుగు రోజులు సెలవు దొరికితే ఇక పండగే కదా మరీ. అసలే మంచు కురిసే కాలం, ఈ సీజన్‌లో ప్రకృతిలో విహారం అంటే మనసుకు ఎంతో ఊరట దొరికినట్టే. అలాంటి ఆహ్లాదకరమైన ప్రదేశాలు మన రాష్ట్రంలోనే చాలానే ఉన్నప్పటికీ వేటికవే ప్రత్యేకం. అల్లూరు జిల్లాలోని పాడేరు ఏజెన్సీ ప్రాంతంలో ఉండే 'వంజంగి' మేఘాల కొండ అందాలు తిలకించడాని పర్యాటకులు పెద్దఎత్తున తరలివస్తున్నారు.అల్లూరి జిల్లా ప్రకృతి అందాలకు నెలవు, కనువిందు చేసే పర్యాటక ప్రదేశాలెన్నో ఉన్నాయిక్కడ. ఎంతో మంది పర్యాటకుల విష్‌లిస్ట్‌లో ఉండే ప్రాంతాలెన్నో ఉంటాయిక్కడ. అందులో వంజంగి కొండ ఒకటి. క్రిస్మస్ సెలవులు కావడంతో వివిధ రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో పర్యాటకులు ఇక్కడికి తరలివచ్చారు.పర్యాటకులతో ఈ ప్రాంతమంతా కిక్కిరిసిపోయింది. అతి తక్కువ ఉష్ణోగ్రతలు ఉన్నప్పటికీ చలిలో అతి కష్టం మీద 5 కిలోమీటర్లు నడిచి, అత్యంత సాహసోపేతంగా కొండపై వరకు చేరుకుంటున్నారు. సూర్యోదయం వీక్షించి తన్మయత్వం పొందుతున్నారు. భూతల స్వర్గంలా కనిపించే, మంచు కైలాసంలో విహరించి మరో ప్రపంచంలో మునిగి తేలినట్లుందని వారి అనుభవాన్ని పంచుకుంటున్నారు. తెల్లవారుజామున రెండు గంటల నుంచి ప్రయాణించి దాదాపు 3 గంటల తర్వాత అంటే ఉదయం 5 గంటలకు కొండపైకి చేరుకుని సూర్యోదయాన్ని చూసి ఆనందిస్తున్నారు. మంచుపై తెలియాడే సూర్యోదయం చూసి సంతోషంలో మునిగి తేలుతున్నారు.ఎముకలు కొరికే చలిలో స్నేహితులు, కుటుంబ సభ్యులతో కలిసి మైళ్ల దూరం నడిచి వెళ్లడం, ఇంకా ఎప్పుడెప్పుడు గమ్యాన్ని చేరుకుంటామా అని వేగంగా నడక. కొండ అంచుల్లోకి చేరుకునే సరికి ఎంతో అలసిపోయినా ఆ అందమైన దృశ్యం కళ్లముందు కదలాడుతుంటే ఆ క్షణం మేఘాల్లో తేలిపోతున్న అనుభూతి. అదే మనసును తేలిక చేస్తుంది అంటున్నారు పర్యాటకులు. చిన్నపిల్లల నుంచి పెద్దల వరకు వంజంగి చేరుకుని ఆనందంగా గడుపుతున్నారు.'ఒకపక్క చలి చాలా ఎక్కువగా ఉంది. కొండపైకి రావడానికి, కిందకు వెళ్లడానికి ఉన్న దారి చాలా కష్టంగా ఉంది. అయినప్పటికీ అవన్నీ దాటుకుని కొండను ఎక్కగానే మనసు తేలికయ్యింది. పొగమంచు విస్తరించి, మబ్బుల నుంచి సూర్యుడు బయటకు వస్తుంటే చూడటం గొప్ప అనుభూతిని ఇచ్చింది. కుటుంబంతో కలిసి మేము ఇక్కడికి వచ్చాం. ఈ ట్రిప్‌ని మేము మర్చిపోలేం.మంచు మేఘాల ఒడిలో లేలేత సూర్యకిరణాలు తాకుతుంటే స్వచ్ఛమైన ప్రకృతి ఒడిలో ఎంతో ఆహ్లాదాన్ని పొందుతున్నామంటున్నారు పర్యాటకులు. కొండ పైన ప్రకృతి రమణీయతను సెల్‌ఫోన్‌లో బంధిస్తున్నారు. ఈ మధురమైన క్షణాల్ని అందమైన జ్ఞాపకాలుగా చిత్రించుకుంటున్నారు. మరి ఇంత కనువిందు చేస్తున్న ప్రదేశాన్ని చేరాలంటే మాత్రం చాలా కష్టపడాల్సి వచ్చిందంటున్నారు పర్యాటకులు. క్లిష్టతరమైన సాహసోపేతమైన ట్రెక్కింగ్ చాలా కష్టంగా ఉందని రోప్‌వే, కింద వరకు రహదారి ఏర్పాటు చేయాలని పర్యాటకులు కోరుతున్నారు.

# రయ్ రయ్‌లు యమ డేంజర్ గురూ

**ప్రాణాలు తీస్తున్న ఓవర్ స్పీడ్**

**తెలంగాణలో ఏటా సగటున 22,000 నుంచి 23,000 ప్రమాదాలు**

**రాత్రి 11 నుంచి తెల్లవారుజామున 4 గంటల మధ్య ఎక్కువ యాక్సిడెంట్లు**

**ట్రాఫిక్ రూల్స్ సరిగ్గా పాటించకపోవడమే కారణం**




త్వరగా గమ్య స్థానం చేరుకోవాలని అడ్డదారి ప్రయాణం, రహదారులన్నీ ఖాళీగా ఉన్నాయనే ఆలోచనతో దూకుడుగా బండి నడపడం, వీటితో పాటు మితిమీరిన వేగం వందలాది ప్రాణాలను బలి తీసుకుంటోంది. రహదారిపై జాగ్రత్తగా వెళ్లే వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. గతేడాది రోడ్డు ప్రమాదాల్లో దేశవ్యాప్తంగా 1.77 లక్షల మంది మృతి చెందారు. వారిలో 1.24 లక్షల మంది మరణానికి అతి వేగమే కారణమని తేలింది. ఈ నేపథ్యంలో నగర పోలీస్ యంత్రాంగం ప్రమాదాల నివారణకు కృషి చేస్తోంది. రహదారి భద్రతపై అవగాహన కల్పించి ప్రమాదాలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రయత్నిస్తుంది. కేసులు నమోదు చేయడంతో పాటు అవగాహన కూడా కల్పిస్తోంది.నగరంలో నిత్యం 25 నుంచి 30 లక్షల వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయని అంచనా. అంతర్రాష్ట్ర, జిల్లాల నుంచి అదనంగా 5 లక్షలకు పైగా బండ్లు వస్తుంటాయి. ప్రధాన మార్గాల్లో ప్రమాదకరంగా గుంతలు, యూటర్న్ దూరంగా ఉండటంతో అడ్డదారి ప్రయాణంతో తరచూ ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా ప్రవేశిస్తున్న ప్రైవేటు బస్సులు, భారీ వాహనాలతో సమస్య జఠిలమవుతోంది. ట్రాఫిక్ పోలీసులు కేసులు నమోదు చేసినా ఉల్లంఘనుల కట్టడి పోలీసులకు సవాల్‌గా మారింది. అధిక శాతం రోడ్డు ప్రమాదాలు రాత్రి 11 నుంచి తెల్లవారుజామున 4 గంటల మధ్య సంభవిస్తున్నాయి. ఆ సమయంలో ఉండే మంచు కారణంగా రోడ్డు సరిగ్గా కనిపించకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రయాణికులు భావిస్తున్నారు. బాధితుల్లో అధిక శాతం ద్విచక్రవాహనదారులే ఉంటున్నారు.

**ప్రమాదాలకు కారణాలివే :**

నగరంలో 50 యాక్సిడెంట్ సంభవించే ప్రాంతాలుండటం.
శిరస్త్రాణం ధరించకుండా ద్విచక్ర వాహనం నడపటం.
సెల్‌ఫోన్ మాట్లాడుతూ, అడ్డదారి ప్రయాణాలు, మద్యం మత్తులో వాహనాలు నడపడం.
పైవంతెనలు, కూడళ్ల మలుపుల వద్ద అయోమయానికి గురవటం.
సీటు బెల్టు సరిగా ధరించకపోవటం.
మైనర్ల డ్రైవింగ్.

**నిబంధనల ఆచరణే రక్షణ కవచం :**

"సురక్షిత ప్రయాణానికి ట్రాఫిక్ నిబంధనలు పాటించడమే ముఖ్య పరిష్కారం. పిల్లల చేతికి వాహనం ఇవ్వటం ప్రమాదమని చెప్పినా చాలా మంది తల్లిదండ్రులు పట్టించుకోవడం లేదు. అతివేగం, మద్యం మత్తులో వాహనం నడపటం కారణంగానే అధిక శాతం ప్రమాదాల బారిన పడుతున్నారు. రోడ్డు ప్రమాదాల్లో అధిక శాతం 20–35 ఏళ్ల వయసున్న వారే మృతి చెందటం ఆందోళన కలిగిస్తోంది.రోడ్లపై నిత్యం నియమ నిబంధనలు పాటించకుండా కొందరు తమ ఇష్టానుసారం బండి నడుపుతుంటారు. అలాగే కొందరు వారి తప్పు లేకపోయినా, అనుకోకుండా ప్రమాదాలు జరిగి మరికొందరు చనిపోతున్నారు. ఈ రోడ్ యాక్సిడెంట్‌లు బాధితుల కుటుంబాల్లో తీరని విషాదాన్ని మిగుల్చుతున్నాయి. అంతేకాదు వారికి సామాజిక, ఆర్థిక నష్టాన్నికలిగిస్తున్నాయి. తెలంగాణలో ప్రతీ ఏటా సగటున 22,000 నుంచి 23,000 రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. అందులో 7,500 నుంచి 7,800 మంది మరణిస్తున్నారు. 4,40,000 పైగా గాయపడుతున్నారు.పిల్లలు మారాం చేస్తున్నారని, వాళ్లకు వాహనం నడపటం వచ్చన్న ధీమాతో కొందరు తల్లిదండ్రులు మైనర్ల చేతికి ద్విచక్రవాహనాలు, కార్లు ఇస్తున్నారు. ఇలా చేస్తే తర్వాత ఆ పెద్దలు బాధపడాల్సి వస్తుంది. చేతికి బండి రాగానే అతివేగంతో దూసుకెళ్తూ ప్రమాదాలకు కారణమవుతున్నారు కొందరు మైనర్లు. కొన్నిసార్లు తీవ్ర గాయాలతో ఆసుపత్రి పాలవుతున్నారని నగర ట్రాఫిక్ పోలీసులు అంటున్నారు. ఈ ఏడాది 10 నెలల వ్యవధిలో మైనర్ డ్రైవింగ్‌పై 6,497 కేసులు నమోదు చేశారు. 3,326 మంది వాహన యజమానులకు కోర్టు సామాజిక, కమ్యూనిటీ సర్వీసెస్ శిక్షలు, రూ.56.22 లక్షల జరిమానా విధించింది.

# ఆన్‌లైన్‌లోకి శ్రీవాణి దర్శన టికెట్లు

**జనవరి నుంచి అమలు!**

**ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసేలా వినూత్న సాంకేతిక విధానం అందుబాటులోకి**

**జీపీఎస్ ఆధారంగా భక్తుల సెల్‌ఫోన్ల నుంచే రోజువారీ బుకింగ్**

**ఇతర ప్రాంతాల నుంచి ఆన్‌లైన్‌లో కొనుగోలు చేయడం అసాధ్యం**



తిరుమల శ్రీవారిని వీఐపీ బ్రేక్ దర్శన పద్ధతిలో దర్శించుకునే భక్తులు శ్రీవాణి టికెట్ల ద్వారా స్వామివారి సేవలో పాల్గొంటారు. దీంతో శ్రీవాణి దర్శన టికెట్ల కోసం నేరుగా తిరుమలకు వచ్చే భక్తుల సంఖ్య క్రమేణా పెరుగుతోంది. ఆఫ్‌లైన్‌లో టికెట్ల విక్రయాల్లో గందరగోళం నెలకొన్న పరిస్థితులు ఉన్నాయి. అదనపు ఈవో కార్యాలయం నుంచి అన్నమయ్య భవనం ఎదుట కొత్తగా ఏర్పాటు చేసిన శ్రీవాణి ట్రస్టు దర్శన టికెట్ల కేంద్రం వద్ద సమస్యలు నిరంతరం ఎదురవుతూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే శ్రీవాణి దర్శన టిక్కెట్లు త్వరలో ఆన్‌లైన్‌లో అందుబాటులోకి రానున్నాయి. తిరుమలలో ఆఫ్‌లైన్ విధానంలో జారీ చేస్తున్న శ్రీవాణి దర్శన టికెట్ల కోటాను త్వరలో ఆన్‌లైన్‌లోకి మార్చేందుకు టీటీడీ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. సిఫార్సు లేఖలకు విపరీతమైన డిమాండ్ ఉంది. దీంతో భక్తులు రూ.10,500 శ్రీవాణి దర్శన టికెట్ల కోసం పోటీ పడుతున్నారు. 3 నెలల ముందుగా ఆన్‌లైన్‌లో రోజుకు 500 టికెట్ల చొప్పున అందుబాటులో ఉంచుతుండగా క్షణాల్లో బుక్ చేసుకుంటున్నారు.మరోవైపు ఆఫ్‌లైన్‌లో ఏరోజుకారోజు తిరుమలలో 800, అలాగే మరో 200 టికెట్లను తిరుపతి విమానాశ్రయంలో జారీ చేస్తున్నారు. శ్రీవాణి దర్శన టికెట్ల కోసం నేరుగా తిరుమలకు వచ్చే భక్తుల సంఖ్య క్రమేణా పెరుగుతోంది. అన్నమయ్య భవనం ఎదుట ఉన్న ఆఫ్‌లైన్ జారీ కేంద్రం వద్ద ఉదయం 6 గంటలకు టికెట్లు ఇస్తుండగా భక్తులు ముందురోజు రాత్రి 7 గంటల నుంచే వేచి ఉంటున్నారు. అప్పటివరకు గదులు దొరక్క కుటుంబ సభ్యులందరూ ఆరుబయట వేచి ఉంటూ ఇబ్బంది పడుతున్నారు. మరోవైపు ఈ కోటా పరిమితంగా ఉండటంతో టికెట్లు రాని భక్తులు ఆందోళనకు దిగడం పరిపాటిగా మారింది. ఎయిర్‌పోర్ట్‌లోను కూడా భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు టీటీడీ అధికారులు గుర్తించారు. శ్రీవాణి టికెట్ల జారీలో నెలకొంటున్న ఇబ్బందులపై టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడితో పాటు ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, అదనపు ఈవో వెంకయ్య చౌదరిలకు తరచూ ఫిర్యాదులు అందుతు న్నాయి. ఈ నేపథ్యంలో సమస్య పరిష్కారం కోసం టీటీడీ ఓ అధ్యయన కమిటీని నియమించారు. వారి వద్ద నుంచి నివేదిక తీసుకున్నారు. ఆఫ్‌లైన్‌లో శ్రీవాణి దర్శన టికెట్ల జారీతో ఇబ్బందులు కొనసాగే అవకాశం ఉందని కమిటీ స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలోనే టీటీడీ ఈ విధానాన్ని రద్దు చేయాలని నిర్ణయించినట్లు తెలిసింది.ఆఫ్‌లైన్ విధానాన్ని రద్దు చేస్తే ఆ టికెట్లను భక్తులకు ఏవిధంగా కేటాయించాలనే దానిపై నిపుణులతో మరో కమిటీని నియమించారు. దాని సిఫార్సుల మేరకు ఏరోజుకారోజు తిరుమలకు వచ్చిన వారు మాత్రమే ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసేలా వినూత్న సాంకేతిక విధానం అందుబాటులోకి తీసుకు రావాలని భావిస్తున్నారు. ఇందులో భాగంగా భక్తులు నేరుగా మొబైల్ ఫోన్ నుంచే కొనుగోలు చేసే అవకాశం కల్పించనున్నారు.భక్తుడు తిరుమలలో ఉన్నట్లు జీపీఎస్ ద్వారా నిర్ధారిస్తారు. ఆ తర్వాతే శ్రీవాణి టికెట్ ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసేందుకు అనుమతి లభిస్తుంది. ఇతర ప్రాంతాల నుంచి ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసేందుకు వీలు పడదు. దీంతో భక్తులు క్యూలైన్‌లో వేచి ఉండకుండానే టికెట్లను ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసుకోవచ్చు. ఈ విధానంలో ఎదురయ్యే లోటుపాట్లను పూర్తి స్థాయిలో పరిశీలించనున్నారు. అనంతరం జనవరి నుంచి అమలు చేయాలని టీటీడీ ఉన్నత అధికారులు భావిస్తున్నట్లు సమాచారం.

# వాట్సప్, క్రోమ్ యూజర్లకు అలర్ట్!

**సైబర్ భద్రతపై టీజీసీఎస్‌బీ డైరెక్టర్ సూచనలు ఇవే**

**సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటున్న టీజీసీఎస్‌బీ**

**క్రోమ్ బ్రౌజర్ లోపాలు, వాట్సప్ అకౌంట్ టేకోవర్ ద్వారా మోసాలు జరుగుతున్నట్లు వెల్లడిల**

**యాప్‌లను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవాలన్న డీజీ శిఖా గోయెల్**



గూగుల్ క్రోమ్ బ్రౌజర్ లోపాలు, వాట్సప్ అకౌంట్ టేకోవర్ తదితర పద్ధతుల ద్వారా సైబర్ మోసగాళ్లు ప్రజల్ని టార్గెట్‌గా చేసుకొంటున్నట్లు పోలీసులు తెలిపారు. ఇవి డేటా చోరీ, ఆర్థిక నష్టానికి దారి తీసే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. అందువల్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీజీఎస్‌సీబీ) డైరెక్టర్ శిఖా గోయెల్ హెచ్చరించారు.యూజర్లు తమ యాప్‌లను అప్‌డేట్ చేయాలని, ఓటీపీలు లేదా వెరిఫికేషన్ కోడ్‌లను ఎవరికీ షేర్ చేయొద్దని ఆమె సూచించారు. ఏదైనా అనుమానం కలిగినట్లయితే వెంటనే 1930కు కాల్ చేయడం లేదా ద్వారా ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేస్తూ తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో వేదికగా 'ఎక్స్' మాధ్యమంలో పెట్టిన పోస్టులో ఆమె పేర్కొన్నారు. ఏ రకంగా సైబర్ దాడికి పాల్పడతారు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి తదితర అంశాలను అందులో వివరించారు.

సైబర్ మోసాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు

**ఈ దాడి ఎలా జరగొచ్చు :**

క్రోమ్ దాడి : మీరు హానికరమైన వెబ్‌లింక్/యూఆర్‌ఎల్‌ను ఓపెన్ చేసినట్లయితే క్రోమ్‌లో ఉన్న లోపం ద్వారా దుర్వినియోగం జరగవచ్చు.

మీ బ్రౌజర్ డేటా, సేవ్ చేసిన పాస్‌వర్డ్స్ డేటా అనధికారికంగా అవతలి వారికి లభిస్తాయి.

వాట్సప్ టేకోవర్ (ఘోస్ట్ పెయిరింగ్ అటాక్) ద్వారా :

ఫేస్‌బుక్ ఫొటో ట్యాగ్ ద్వారా లేదా ఆఫర్లు, హెచ్చరిక ద్వారా గానీ ఫేక్ లింక్/మెసేజ్ వస్తుంది.

అలా వచ్చిన లింకును నిజమైందేనని మీరు భావించి వాట్సప్ వెరిఫికేషన్/పెయిరింగ్ కోడ్‌ను ఎంటర్ చేసినట్లయితే నేరస్థులు తమ డివైజ్‌ను లింక్డ్ డివైజెస్ ద్వారా జత చేస్తారు.

మీ మొబైల్‌లో వాట్సప్ పనిచేస్తూనే ఉంటుంది. నేరగాళ్లు కూడా మీ వాట్సప్ చాట్‌ను గమనిస్తుంటారు. ఫోన్‌లకు వచ్చే అనుమానిత లింక్‌లపై ఎట్టిపరిస్థితుల్లోనూ క్లిక్ చేయొద్దు.

**సైబర్ మోసాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

మీ అకౌంట్ సైబర్ నేరగాళ్ల పర్యవేక్షణలో ఉందని అనుమానం వస్తే సంబంధిత యాప్/బ్రౌజర్‌ని వాడటం వెంటనే ఆపేయండి.

అన్ని ఆధారాలనూ భద్రపరుచుకోండి. మెసేజ్‌లు, లింక్‌లు, పాప్ అప్స్‌ను స్క్రీన్‌షాట్‌లు తీసుకుని ఉంచండి.

ట్రాన్సాక్షన్ ఐడీలు, కాల్ లాగ్స్, యూటీఆర్ నంబర్లు, సేవ్ చేయండి.

వాట్సప్‌లో లింక్డ్ డివైజెస్ ఆప్షన్‌ను చెక్ చేసుకోండి.

ఒకవేళ తెలియని డివైజ్‌లతో లింక్ అయి ఉన్నట్లయితే వెంటనే రిమూవ్ చేయండి.

గూగుల్ క్రోమ్‌ను తాజా వెర్షన్‌కు అప్‌డేట్ చేయండి.

ఈ–మెయిల్, బ్యాంకింగ్, సోషల్ మీడియా పాస్‌వర్డ్‌లను మార్చుకోండి.

ఒకవేళ నగదు సంబంధిత ట్రాన్సాక్షన్లు జరిగితే మీ బ్యాంకు/పేమెంట్ యాప్‌నకు సమాచారం ఇవ్వండి.

# ఈ హైవే విస్తరణ ఎందుకు

**ఏపీ ఎన్‌హెచ్ ప్రాజెక్టులకు మోర్త్ అడ్డంకులు**

**పెడన-లక్ష్మీపురం హైవే విస్తరణ వద్దంటూ కొర్రీ**

**గుడివాడ, గుడ్లవల్లేరుల వద్ద బైపాస్‌లు చాలని మెలిక**

**దోర్నాల-శ్రీశైలం హైవే విస్తరణకు రాష్ట్రం నిధులు వెచ్చించాలని పట్టు**



రాష్ట్రానికి చెందిన పలు జాతీయ రహదారుల ప్రాజెక్టుల మంజూరు విషయంలో కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ (మోర్త్) ఉన్నతాధికారులు పదేపదే కొర్రీలు వేస్తున్నారు. ప్రాజెక్ట్ మంజూరు అయ్యాక డీపీఆర్ సిద్ధం చేసి పంపితే అనుమతులు ఇవ్వకుండా మోకాలడ్డుతున్నారు. ఈ ప్రాజెక్టులు వద్దు అనేలా వ్యవహరిస్తున్నారు. పెడన – లక్ష్మీపురం నేషనల్ హైవే, దోర్నాల – శ్రీశైలం హైవేల విస్తరణల విషయంలోనూ ఈ పరిస్థితి నెలకొంది. వీటి విస్తరణకు ఉన్న ఆవశ్యకత, ట్రాఫిక్ వివరాలతో సమగ్ర నివేదికలు ఇచ్చినా దిల్లీలోని ఉన్నతాధికారుల తీరులో మార్పు రావడం లేదు.కృష్ణా జిల్లా పెడన నుంచి గుడివాడ, నూజివీడు, విస్సన్నపేట మీదుగా తెలంగాణ సరిహద్దులోని లక్ష్మీపురం వరకు 118 కిలోమీటర్ల మేర జాతీయ రహదారి–216 హెచ్‌ను విస్తరించేందుకు రాష్ట్ర అధికారులు ప్రతిపాదించారు. పెడన నుంచి నూజివీడు వరకు 4 వరుసలకు గాను, అక్కడి నుంచి లక్ష్మీపురం వరకు 2 వరుసలుగా విస్తరించాలనుకున్నారు. ఇందుకుగానూ మొత్తం రూ.4,245 కోట్లు వ్యయం అవుతుందని డీపీఆర్ కూడా రూపొందించారు.ఇందులో సివిల్ పనుల విలువ రూ.2 వేల కోట్లు, మిగిలినది భూసేకరణ, ఇతర అవసరాలకు అయ్యే వ్యయంగా లెక్కించారు. కొద్దిరోజుల కిందట డీపీఆర్‌ను మోర్త్ ఆమోదం కోసం పంపారు. ఇటీవల దీనిపై జరిగిన సమావేశంలో హైవే విస్తరించాల్సిన అవసరం లేదంటూ ఉన్నతాధికారులు పేర్కొన్నారు. అమరావతి అవుటర్ రింగ్‌రోడ్డును నిర్మిస్తుండటంతో, ఈ హైవే విస్తరణ ఎందుకని మెలిక పెట్టారు. కేవలం గుడివాడ, గుడ్లవల్లేరుల వద్ద బైపాస్‌లు నిర్మిస్తే చాలనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ మేరకు ప్రతిపాదనలు రూపొందించి తీసుకు రావాలని ఆదేశించారు. దీంతో ఏపీ అధికారులు విస్తుపోయారు.ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలానికి వెళ్లే దోర్నాల–శ్రీశైలం హైవే 765ను విస్తరించనున్నారు. మొత్తం 77 కిలోమీటర్ల మేర ఉన్న ఈ హైవేలో ప్రస్తుతం చాలా చోట్ల 5.5 మీటర్ల నుంచి 7 మీటర్ల వెడల్పు మాత్రమే ఉంది. దీనిని 10 మీటర్ల వెడల్పుతో విస్తరించేలా సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) సిద్ధం చేస్తున్నారు. ఇదంతా అటవీ ప్రాంతమే. ఇందులో పులుల సంరక్షణ ప్రాంతం కూడా ఉంది. దీంతో దాదాపు 15 నుంచి 20 కి.మీ. మేర ఎలివేటెడ్ వంతెన నిర్మించి, దానిపై నుంచి వాహనాలు వెళ్లేలా ప్రణాళిక రూపొందిస్తున్నారు.ఎలివేటెడ్ వంతెన నిర్మాణానికి అయ్యే వ్యయంలో ఏపీ ప్రభుత్వం కొంత మేర నిధులను వెచ్చించాలని, ఎంత శాతం ఇస్తారో చెప్పాలంటూ మోర్త్ అధికారులు అడుగుతున్నారు. ఇదే హైవేలో హైదరాబాద్ నుంచి శ్రీశైలం వచ్చే మార్గాన్ని కూడా విస్తరిస్తుండగా, అందులో కూడా కొంతభాగం ఎలివేటెడ్ వంతెన ఉంది. అయితే ఈ విషయంలో తెలంగాణ ప్రభుత్వం ఆ వంతెన వ్యయంలో కొంత వెచ్చించేందుకు సమ్మతించింది. దీంతో మోర్త్ అధికారులు ఏపీ ప్రభుత్వం కూడా కొంత నిధులు వెచ్చించాలని ఒత్తిడి చేస్తున్నారు.విజయవాడ మీదుగా వెళ్లే చెన్నై–కోల్‌కతా హైవేలో మహానాడు కూడలి నుంచి నిడమానూరు వరకు 7 కిలోమీటర్ల మేర ఎలివేటెడ్ వంతెన నిర్మాణానికి గతంలో అనుమతించారు. దీనికి రూ. 700 కోట్లు వ్యయమవుతుందని అంచనా కూడా వేశారు. ఇందులో కొంత భాగం మెట్రో రైల్ మార్గం ఉండటంతో డబుల్‌డెకర్ వంతెన నిర్మించే ప్రతిపాదన ఉంది. ఇంతలో మోర్త్ ఉన్నతాధికారి ఈ ఎలివేటెడ్ వంతెనే వద్దంటూ మెలిక పెట్టారు.విజయవాడ పశ్చిమ బైపాస్ పూర్తి కావడం, అమరావతి అవుటర్ రింగ్ రోడ్ కూడా నిర్మించనుండడంతో విజయవాడ నగర పరిధిలో ఎలివేటెడ్ వంతెన అవసరం లేదంటున్నారు. నగరంలో తీవ్రంగా ఉన్న ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ఈ ఎలివేటెడ్ వంతెన ఎంతో కీలకం. అయినా కొర్రీలు వేస్తున్నారు. ఆయా ప్రాజెక్టులపై రాష్ట్ర ఎంపీలు చొరవ చూపిస్తేనే మోర్త్‌లో వాటికి ఆమోదం లభించే అవకాశం ఉంది. రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులతో ఎంపీలు కలిసివెళ్లి మోర్త్ ఉన్నతాధికారులపై ఒత్తిడి తేవాలనే అభిప్రాయం వినిపిస్తోంది.

# ఢిల్లీ వాయు కాలుష్యంపై సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ ఆందోళన

**దీర్ఘకాలిక పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలన్న సీజేఐ**

దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్య తీవ్రత ఆందోళన కలిగిస్తోంది. ఢిల్లీ వాయు కాలుష్యంపై వివిధ సంస్థలు, రాజకీయ నాయకులతో పాటు సుప్రీంకోర్టు కూడా పలు సందర్భాల్లో స్పందించింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఈ అంశంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. అయితే సంబంధిత సంస్థలు దీనికి పరిష్కారం కనుగొంటాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.దేశ రాజధానిని పీడిస్తున్న ఈ సమస్యను నివారించడానికి స్వల్పకాలిక ప్రయోజనాలు కలిగించే విధానాల కంటే దీర్ఘకాలిక పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని ఆయన అభిప్రాయపడ్డారు. గోవాలో జరిగిన ఓ కార్యక్రమానికి హాజరైన జస్టిస్ సూర్యకాంత్ మీడియాతో మాట్లాడుతూ, ఢిల్లీ వాయు కాలుష్యంపై పర్యావరణ సంస్థలు, నిపుణులు సమర్థవంతంగా పరిష్కారం కనుగొంటారని అభిప్రాయపడ్డారు.ఢిల్లీలో వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయిలో పెరుగుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం ఉదయం హానికర పొగమంచు ఢిల్లీలోని అనేక ప్రాంతాలను కమ్మేసింది. దీంతో దృశ్య నాణ్యత కూడా బాగా పడిపోయింది. వాయు కాలుష్యం తీవ్రంగా ఉండటంతో గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ స్టేజ్–4 కింద ఆంక్షల అమలును కొనసాగిస్తున్నారు. ఢిల్లీ వ్యాప్తంగా గాలి నాణ్యత సూచీ (ఏక్యూఐ) గురువారం ఉదయం 220గా నమోదైంది. ఓ సమయంలో 310గా కూడా నమోదైనట్లు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి వెల్లడించింది.



PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI S HARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUG-GARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI . TELTEL/2021/81092 : PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com